క్లుప్తంగా

సైబర్ నేరాలపై అవగాహన



మద్దూరు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతాయి, వాటి బారిన పడకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను బుర్రకథ రూపంలో బుధవారం మద్దూరు ఎస్‌బీఐ ఎదుట ప్రదర్శించారు. హైదరాబాద్‌కు చెందిన పద్మావతి బుర్రకథ కళాబృందం ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. డిజిటల్ మనీ ద్వారా లావాదేవీలు చేస్తున్న క్రమంలో ఏ విధంగా మోసాలు జరుగుతాయో ఎస్‌బీఐ మేనేజర్ నవీన్‌కుమార్, క్షేత్రాధికారి నాగేందర్ నాయక్‌లు వివరించారు. కార్యక్రమంలో కళాకారులు పద్మావతి, గణేష్, పవన్‌కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కొత్తపల్లి: అనారోగ్య కారణాలతో వివిధ ఆస్పత్రుల్లో చికిత్స తీసుకొని ఆర్థిక ఇబ్బందులు పడుతూ సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, రూ.1.26 లక్షలు మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం మండలంలోని కొత్తపల్లి తండాకు చెందిన లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లాల్యా నాయక్, భాస్కర్ నాయక్, లబ్ధిదారులు ఉన్నారు.

వంతెన నిర్మించాలని వినతి

మరికల్: నాయీబ్రాహ్మణ శ్మశాన వాటికకు వెళ్లే రహదారిపై వంతెన నిర్మించాలని నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు బుధవారం ఎమ్మెల్యే పర్ణికారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. తమ కులంలో ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలకు వెళ్లాలంటే నడుము లోతు నీటిలో వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే పైపులు వేసి మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అశోక్, వేణు, గోపాల్, బాల్‌రాజ్, భీములు, రవి పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో మరింత భద్రత



నారాయణపేట రూరల్: ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని రూరల్ ఎస్‌ఐ రాయుడు అన్నారు. మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో సీసీ కెమెరాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని, దొంగతనాలు, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల కట్టడికి ఎంతో ఉపయోగ పడతాయన్నారు. అనంతరం గ్రామస్తులు సమీకరించిన రూ.35వేలు ఎస్‌ఐకి అందించారు. త్వరలో గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నవోదయకు విద్యార్థి ఎంపిక



మాగనూర్: మండలంలోని అడవిసత్యారం ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థి మహబూబ్‌నగర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి చదివేందుకు పాఠశాలకు చెందిన నవీన్ (5వ తరగతి)ఎంపికైనట్లు హెచ్‌ఎం తిరుపతి తెలిపారు. పాఠశాలలో నవదోయ విద్యాలయం కోసం చాలా సంవత్సరాలుగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. బుధవారం గ్రామ మాజీ సర్పంచ్ తనయుడు శివరాంరెడ్డి విద్యార్థిని, ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివరాంరెడ్డి, నర్సింహులు, ఉపాధ్యాయులు జగపతి పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

కోస్గి రూరల్: నారాయణపేట జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సత్యయాదవ్‌ను బీజేపీ మండల నాయకులు బుధవారం జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ కోటకొండ రాము మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందెందుకు కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలెం ప్రశాంత్‌కుమార్, అంజయ్య, సీటీ వెంకటేష్, శ్రీకాంత్, నరేష్ ఉన్నారు.

అక్రమ రవాణాకు అడ్డూఅదుపు లేదు



టైరోడ్డులోని బిల్డర్ భవన నిర్మాణానికి కృష్ణానది నుంచి పెద్ద ఎత్తున తరలించిన ఇసుక డంపు

- గుట్టుచప్పుకాకుండా ఇసుక, మొర్రం తరలింపు
- అసైన్‌మెంట్ భూముల్లో యథేచ్ఛగా తవ్వకాలు
- మామూళ్ల మత్తులో అధికారులు

కృష్ణా: మండలం రాష్ట్ర సరిహద్దులో ఉండడం మూలంగా ఇక్కడి అధికారులు, అక్రమార్కులు ఆడిందే ఆట, పాడిందే పాటగా తయారైంది. జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఈ మండలంపై లేకపోవడంతో రెవెన్యూ అధికారుల అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయింది. టైరోడ్డు, ముడుమాల్, కృష్ణా, కున్సీ, ఖాన్‌దొడ్డి ఇలా అన్ని గ్రామాల్లో అక్రమ ఇసుక, మొర్రం రవాణా కొనసాగుతున్నా అధికారులు తమకు ఇచ్చే మామూళ్ల మత్తులో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. పక్షం రోజుల క్రితం ముడుమాల్ నది నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ సీజ్ కావడంతో పాటు నల్లగట్టు నుంచి అక్రమంగా మొర్రం తీసుకెళ్లే టిప్పర్, రెండురోజుల క్రితం టైరోడ్డులో 6 ఇసుక టిప్పర్లు టాస్క్‌ఫోర్స్ వారు సీజ్ చేశారు. ఈ మండలంలో అక్రమ ఇసుక రవాణా, మొర్రం ఎంత పెద్ద మొత్తంలో జరుగుతుందో అర్థం అవుతోంది. ముడుమాల్ గ్రామంలో పగలు, రాత్రి తేడా లేకుండా అధికార పార్టీకి చెందిన నాయకులు మొర్రం, ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుంటున్నారు. ఈ అక్రమ రవాణాలో అధికారుల అండదండలు ఉండడంతోనే పగలు రాత్రి తరలించుటకు అవకాశం ఉంటుంది. ఏది ఏమైనా అధికారులు కాస్త అవినీతి సొమ్ముపై కాకుండా తమ విధులపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

అసైన్డ్ భూముల్లో తవ్వకాలు

మండలంలోని గుడెబల్లూర్ గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు ఏకంగా ఖాన్‌దొడ్డి గ్రామంలోని అసైన్డ్ భూమిలో మొర్రం తవ్వి ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటే అధికారులు చూస్తూ ఉన్నారు. టైరోడ్‌లోని వ్యక్తి తన వెంచర్‌లో కడుతున్న భవనానికి కృష్ణానదిలోని ఇసుకను పెద్ద మొత్తంలో తరలించినా, అధికారులు చూసినా పట్టించుకోకుండా ఉండడంపై ఆరోపణలు వస్తున్నాయి. ఓ ఇంటి నిర్మాణానికి ట్రాక్టర్ ద్వారా తరలిస్తుంటే పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆగమేఘాల మీద వచ్చి ట్రాక్టర్లను సీజ్ చేస్తారు. మరీ వాటిని ఎందుకు సీజ్ చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా కలెక్టర్ కృష్ణా మండలంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఖాన్‌దొడ్డిలో అసైన్డ్ భూమిలో అధికార పార్టీకి చెందిన నాయకుడు మొర్రం కోసం తవ్విన గుంతలు

విచారణ చేస్తాం..

మండలంలో జరుగుతున్న మొర్రం త్రవ్వకాలు, టైరోడ్‌లోని ఇసుక డంపులపై విచారణ చేస్తాం. అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తాం.

– వెంకటేష్, తహసీల్దార్

సన్నబియ్యం పేదలకు వరం



గుడిగండ్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాగనూర్: సన్నబియ్యం పేదల పాలిట వరమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మక్తల్ మండలం గుడిగండ్ల గ్రామంలో రేషన్ దుకాణంలో ఆయన మండల అధికారులు, వివిధ పార్టీల నాయకులతో కలిసి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగాది పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పేదలకు తీపి కబురు అందించిందన్నారు. ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించి, కార్యరూపంలోకి తీసుకురావడం నిజంగా గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, గణేష్ పాల్గొన్నారు.

పేదల కడుపునింపేదుకే సన్న బియ్యం

పేద, సామాన్య ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ రహ్మతుద్దీన్, ఆర్‌ఐ బాలరాజు, పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పాథర్చేడ్‌లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తున్న తహసీలార్ మల్లారెడ్డి

లబ్ధిదారులందరికీ సన్నబియ్యం

నర్వ: రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం అందుతుందని తహసీల్దార్ మల్లారెడ్డి అన్నారు. పాథర్చేడ్‌లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో చెన్నయ్యసాగర్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శరణప్ప, లంకాల్ కుర్వ మహేష్, బోలుబండ వెంకటేష్, అజయ్ పాల్గొన్నారు.

రైతులు ఎక్కడా ఇబ్బందులు పడొద్దు



ధన్వాడలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

- ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

నారాయణపేట/ధన్వాడ: రైతులు ఎక్కడా ధాన్యం అమ్మేందుకు ఇబ్బందులు పడకుండా ఐకేపీ, సింగల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. ధన్వాడ మండలంలోని కిష్టాపూర్, కొండాపూర్, గోటూర్, మందిపల్లి, ధన్వాడ సింగల్ విండో కార్యాలయంలో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. యాంనోనిపల్లి గ్రామంలో రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారు బోయ మణెమ్మ, నర్సింహులు ఇంట్లో ఎమ్మెల్యే సన్నబియ్యం భోజనం చేశారు. రైతుల ధాన్యానికి బోనస్ డబ్బులు అందజేస్తామన్నారు. ఇందులో సింగల్ విండో అధ్యక్షులు వెంకట్రామ్‌రెడ్డి, సీఈఓ వెంకట్రాములు, తహసీల్దార్ సింధుజా, ఏఓ నవీన్‌కుమార్, డీసీసీబీ బ్యాంకు మేనేజర్ కల్పన, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరహరి, రాజు, నిరజంన్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

- నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొను గోలు కేంద్రాల్లో విక్రయించి లబ్ధిపొందాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు, మార్కెట్ కార్యదర్శి భారతి, సూపర్‌వైజర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మద్దూరు: యాసంగి సీజన్‌లో పండించిన వరిని ప్రభుత్వం కొనుగోలు చేయడానికి మద్దూరులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోస్గి ఏఎంసీ చైర్మన్ భీములు, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ ప్రారంభించారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. మండలంలోని రెనివట్ల, జాదరావ్‌పల్లిలో రేషన్ లబ్ధిదారుల కు సన్నబియ్యం పథకం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గౌడ కులస్తుల గుడి బహిష్కరణ దారుణం



ధన్వాడ: గౌడ కులస్తుల గుడి బహిష్కరణ చేయడం అత్యంత దారుణమని బీఎస్పీ నారాయణపేట జిల్లా ఇన్‌చార్జి ఎలిగండ్ల వెంకటేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరుగట్ల మండలం తాడ్లరాంపూర్ గ్రామంలో గ్రామ కమిటీ అభివృద్ధి పెద్దలు గీత కార్మికులు కల్లు గీయాలంటే గ్రామ పంచాయతీకి పన్ను చెల్లించాలని నియమం పెట్టినట్లు తెలిపారు. గౌడ సోదరులు చెల్లించలేకపోవడంతో వారిని గ్రామ బహిష్కరణ చేశారన్నారు. శ్రీరామనవమి రోజు వందల మంది ముందు గౌడ మహిళలను గుడి నుంచి వెళ్లిపోతేనే పూజ ప్రారంభిస్తామని, వారిని బయటకు పంపించారని, ఇలాంటి వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని కుల బహిష్కరణకు అడ్డుకట్ట వేయాలన్నారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ రాజు, మండల అధ్యక్షులు రవికుమార్, మహమూద్, కురుమూర్తి పాల్గొన్నారు.

అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలి



మద్దూరు: రాష్ట్రంలో అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు అందజేయాలని పీడబ్ల్యూ, పీవైఎల్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఈ సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ మహేష్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇవ్వకపోవడంతో వేలాది మంది ప్రజలు రేషన్ సరుకులకు దూరమయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కొత్త రేషన్‌కార్డులు అందించలేదన్నారు. వినతిపత్రం అందజేసిన వారికి పీడబ్ల్యూ, పీవైఎల్ నాయకులు అంజి, కాశీ, ఎల్లప్ప, కృష్ణ, వెంకటమ్మ, రాములమ్మ, కొండ నర్సింహులు, కిష్టప్ప, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

రైతులకు పాస్‌బుక్కులు ఇవ్వాలి



ఊట్కూరులో తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

ఊట్కూరు: రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకూ పాస్‌బుక్కులు వెంటనే అందించాలని బుధవారం సీపీఐఎంఎల్ పార్టీ నాయకులు తహసీల్దార్ చింత రవికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సలీం మాట్లాడారు. రైతులు పంట పొలాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నా పాసుబుక్కులు సకాలంలో రాకపోవడంతో ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. పాసుబుక్కులు లేకపోవడంతో పలు పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అధికారులు స్పందించి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారం లోపు పట్టా పాసు బుక్కులు అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సావిత్రమ్మ, బాలుగౌడ్, పెద్దపొర్ల భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ మేట్లను ప్రభుత్వం గుర్తించాలి



ఊట్కూరులో ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న సీనియర్ మేట్లు

ఊట్కూరు: ఉపాధిహామీ పథకంలో బిల్లులు నిర్వహిస్తున్న సీనియర్ మేట్లను ప్రభుత్వం గుర్తించాలని కోరుతూ బుధవారం ఎంపీడీఓ ధనుంజయ్యగౌడ్‌కు వారి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీనియర్ భీమ్‌శంకర్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలోని 11 గ్రామాలలో కొన్నేండ్లుగా ఫీల్డ్ అసిస్టెంట్లు లేరన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని వారి స్థానంలో సీనియర్ మేట్లను విధులు నిర్వహిస్తూ ఉపాధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2018 నుంచి సీనియర్ మేట్లుగా విధులు నిర్వహిస్తున్న తమను ప్రభుత్వం గుర్తించడం లేదని, అధికారులు స్పందించి వెంటనే వారి పేర్లను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ మేట్లు నర్సింహ, శ్రీనివాస్, కృష్ణ, జగదీష్, రాజు, ఇస్మాయిల్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజలో పాల్గొన్న రాజ్‌కుమార్‌రెడ్డి

దామరగిద్ద: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఊరిలో గుడిబడి అభివృద్ధి మనందరి బాధ్యతగా గుర్తించాలని భీమ్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సజనాపూర్‌లో ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు ధ్వజస్తంభ దాత రాజ్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రతిష్ఠాపన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆధ్యాత్మిక చింతన అలవడేందుకు గుడులు, విజ్ఞానాన్ని అందించేందకు బడులు ఎంతో అవసరమన్నారు. నాభిశిల ఆడపడుచుల ఆరాధ్య దైవమని, ఊరు ఆడపడుచులు పాల్గొని పండుగ చేసుకోవడం సంతోషకరమన్నారు. గ్రామంలో మాణికేశ్వరి మాత ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. గట్‌రెడ్డిపల్లి గ్రామంలో జరిగిన మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో భీమ్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, చందు, మాజీ సర్పంచ్ కన్నప్ప, లాలప్ప, నాగప్ప, గోపాల్, వెంకటప్ప, మహిళలు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



కంటి వైద్య శిబిరం ప్రారంభిస్తున్న నాయకులు

మాగనూర్: లయన్స్ క్లబ్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం మాగనూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 130 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 52 మందికి కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం కొందరికి రాంరెడ్డి లయన్స్ కంటి ఆస్పత్రికి ప్రత్యేక వాహనంలో తరలించినట్లు తెలిపారు. మిగతా వారికి కంటి అద్దాలు, మందులు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు జ్యోతి, సత్యంగౌడ్, ఖాజా, ఎంపీడీఓ రహ్మతుద్దీన్, పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



మద్దూరు: మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ మీడియం పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠాలు బోధించిన విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం సమ్రీన్‌బేగం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయూబ్, షహనాబేగం, అస్మాబేగం, ఫరీన్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించాలి



నారాయణపేట ఎడ్యుకేషన్: డీఎస్సీ 2008 కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల వేతనాలు త్వరగా చెల్లించాలని తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నరసింహ తెలిపారు. ఈ మేరకు బుధవారం తపస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డీఈఓ గోవిందరాజులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. డీఎస్సీ 2008 కాంట్రాక్ట్ ఉద్యోగులు నియమించి రెండు నెలలు పూర్తి కావస్తున్నా, వారి జీతాలపై స్పష్టత లేదన్నారు. దీంతో వారు మానసిక క్షోభకు గురి కావడంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వారి వేతనాలు చెల్లించేందుకు తగు చర్యలు తీసుకోవాలని డీఈఓకు విన్నవించారు. కార్యక్రమంలో దామరగిద్ద మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నారాయణపేట మండల ప్రధాన కార్యదర్శి చిన్న నర్సింహులు పాల్గొన్నారు.

సిలిండర్ ధర తగ్గించాలని ధర్నా



కోటకొండలో ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: పెంచిన గ్యాస్ సిలిండర్ ధర తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. మండలంలోని కోటకొండలో మహిళలతో కలిసి ఖాళీ సిలిండర్లతో ర్యాలీ చేశారు. భగత్‌సింగ్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు జయలక్ష్మి మాట్లాడుతూ.. సామాన్యుల నడ్డి విరుస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. బడా వ్యాపారులకు అండగా ఉంటూ, వారికి రాయితీలు కల్పిస్తున్నారని, బీద మధ్యతరగతి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఒకపక్క ఉచిత అంటూ మరోపక్క ధరలను పెంచి ఇబ్బందుల గురి చేయడం సరికాదన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో భీమేష్, కనకప్ప, సుభాష్, వెంకటయ్య, లక్ష్మి, పద్మమ్మ, కాశీం, బాలప్ప, అఫ్రీద్ పాల్గొన్నారు.

ఎదుగుదలకు పౌష్టికాహారం అవసరం

నర్వ: మనిషి శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని సీడీపీఓ సరోజిని అ న్నారు. బుధవారం ఉందేకోడ్‌లోని అంగన్‌వాడీ సెంటర్-3లో పోషణ వారోత్సవాలు నిర్వహించా రు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, కిషో ర్ బాలికలకు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. సీమంతం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ సరోజిని, సూపర్ వైజర్ మహేశ్వరి, నీతి అయోగ్ నర్వ మండల కోఆర్డినేటర్ బాలాజీ, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ అ నురాధ, పోషణ ట్రాకర్ కోఆర్డినేటర్ రాజేష్‌కుమార్, ఏఎన్‌ఎం నర్సమ్మ, మహిళలు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి



కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులతో సహపంక్తి భోజనం చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు

కోస్గిరూరల్: కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం తాజా కూరగాయలతో పౌష్టికాహారం అందించాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాచారం గ్రామంలో కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. భోజనశాలలో బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం తాజా కూరగాయలతో ఆహారం వడ్డించాలన్నారు. విద్యార్థులతో పాటు సహపంక్తి భోజనం చేశారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సుభాష్, తదితరులు ఉన్నారు.

భోజనం రుచికరంగా ఉండాలి

కృష్ణా: ప్రతి పాఠశాలలో నిర్వహకులు మధ్యాహ్న భోజనం విద్యార్థులకు రుచికరంగా వడ్డించాలని తహసీల్దార్ వెంకటేష్ సూచించారు. మండలంలోని ఐనాపూర్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.